www.ninadam.co.in

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం 1 మార్చి 2024 | తెలంగాణ ప్రాంతీయం | పేజీలు : 08



## గుడిసే వాసులకు పట్టాలు ఇప్పించండి

సిపిఐ నేత, మాజీ ఎంఎల్ఏ చాడ వెంకట్ రెడ్డికి గుడిసెవాసుల వినతి

04




# దేశ భవిష్యత్ కాంగ్రెస్ తోనే

దేశ భవిష్యత్ కాంగ్రెస్ తోనే
మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

- తెలంగాణ ప్రజలు ఇందిరమ్మ రాజ్యం కోరుకున్నారు..
- మాట నిలబెట్టుకునే సత్తా కాంగ్రెస్ ది..
- ఆర్ గ్యారంటీలు పక్కా అమలు చేస్తాం..
- పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించండి..

**ఇల్లందు, ఫిబ్రవరి 29(నినాదం న్యూస్):** దేశ భవిష్యత్ కాంగ్రెస్ తోనే అని రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.గురువారం స్థానిక జెకె సింగరేణి మైదానంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అధ్యక్షతన నిర్వహించిన మహబూ బాబాద్ పార్లమెంటరీ సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.ఇందిరమ్మ రాజ్యంలో అభయహస్తం ఆరు గ్యారెంటీలను పక్కాగా అమలు చేస్తామని,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఆర్టీసీ బస్సుల ద్వారా ఉచిత ప్రయాణాన్ని ప్రవేశపెట్టగా నేటి వరకు 17 కోట్ల మంది మహిళలు రూపాయి ఖర్చు లేకుండా ప్రయాణం చేశారన్నారు.తెలంగాణ రాష్ట్రంలో నవంబర్30 వ తారీఖున జరిగిన ఎన్నికల్లో భారతదేశ ప్రజలందరూ తెలంగాణ వైపు చూశారు.ఆనాడు తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని కాదని రెండు పర్యాయాలు మాయ మాటలు చెప్పే మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుని గెలిపించారు.రెండు పర్యాయాలు తన పరిపాలనలో మాయ మాటలు, దోపిడీని,మోసాన్ని,కుట్రపూరిత నిర్ణయాలను చూసిన తర్వాత మార్పు కావాలని ప్రజలు కోరుకున్నారు.

2లో

## ఓ పేపర్ బాయ్.. 4 ఉద్యోగాలు సాధించాడు



**ఆర్మూర్, ఫిబ్రవరి 29( నినాదం న్యూస్):** ఆర్మూర్, ఆర్మూర్ మండలం గోవింద్ పెట్. గ్రామా నికి చెందిన ఒక సామాన్యమైన కుటుంబం కటిక పేదరికాన్ని చూసిన తల్లిదండ్రులు ఇద్దరు కొడుకులను ఉన్నత స్థానంలో చూడాలని వారు కష్టపడి కుమా రులను ఉన్నత చదువులు చదివించారు. హాస్టల్లో ఉంటూ కష్టపడి చదివి ఉద్యోగాలు సాధించారు. సిరిపురం చిన్న సాయన్న, తల్లి లక్ష్మి, వీరికి ఇద్దరు కుమారులు చిన్ననాటి నుండి గోవింద్ పెట్ గ్రామంలో జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల యందు పదవ తరగతి వరకు చదువుకొని ఇం టర్ ఆర్మూర్ ప్రభుత్వ కాలేజీలో చేరి డిగ్రీ ఎస్ ఎస్ ఆర్ కాలేజీ నిజామాబాద్. లో పూర్తిచేసి ఉస్మానియా యూని వర్సిటీ ఆర్ట్స్ కాలేజీలో చేరి పీజీ, పీహెచ్, డి. చేసి నాలుగు ఉద్యోగాలను సంపాదించాడు. ఒకటి డిగ్రీ లెక్చరర్, రెండ వది జూనియర్ కాలేజ్ లెక్చరర్, మూడవది పోస్ట్ గ్రాడ్యు యేట్ టీచర్, హైదరాబాదులో చదువుతూనే పేపర్ బాయ్ గా క్యాటరింగ్ పనులకు వెళ్లి వచ్చిన డబ్బులతో చదువుకు సంబంధించిన బుక్స్ ను కొనుగోలు చేసుకుని కష్టపడి చదివి ఈ ఉద్యోగాలను సాధించాడు గ్రామానికి వస్తే వ్యవసాయ పనులు కూలి పనులు చేసి తల్లిదండ్రులకు సహాయపడేవాడు. అలా కష్టాల నుండి పైకి వచ్చి కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అందుకున్న సిరిపురం సురేందర్, అలాగే ఇతని అన్న కూడా కష్టపడి చదివి ప్రస్తుతం డిచ్ పల్లి లోని ఏడవ బెటాలియన్ లో సబ్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్నాడు ప్రస్తుతం సురేందర్, తెలంగాణ గురుకుల లెక్చరర్ గా ఉద్యోగానికి ఎన్నికై విధులలో చేరను న్నారు. ఇలాంటి ఆణిముత్యాలను కన్న తల్లిదండ్రులకు వారి కుమారులకు గోవింద్ పెట్ గ్రామ ప్రజల తరపున వారి స్నేహితుల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.

## గవర్నర్ చేతుల మీదుగా మనోజ్ కుమార్‌కు గోల్డ్ మెడల్

వీణవంక మండల యువకుడికి అరుదైన సత్కారం



2లో

## గవర్నర్ చేతుల మీదుగా గోల్డ్ మెడల్ అందుకున్న మనోజ్ కుమార్

### వీణవంక మండల యువకుడికి అరుదైన సత్కారం



**జమ్మికుంట, ఫిబ్రవరి 29 (నినాదం న్యూస్):** పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం 16 వ స్నాతకోత్సవం సందర్భంగా హైదరాబాదులోని రవీంద్రభారతిలో ఎం ఏ లింగ్విస్టిక్స్ (భాషా శాస్త్రం) విభాగంలో ప్రథమ స్థానం పొందిన కరీంనగర్ జిల్లా వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన విశ్వకర్మ విద్యార్థి సజ్జనపు మనోజ్ కుమార్. తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళసై సౌందరరాజన్ పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ తంగేడ కిషన్ రావు ల చేతుల మీదుగా ప్రశంసా పత్రము గోల్డ్ మెడల్ అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మనోజ్ కుమార్ మాట్లాడుతూ భవిష్యత్తులో ఇదే భాషా శాస్త్రంలో పీహెచ్డీ పట్టా పొందుతానని ఆశాభావం వ్యక్తం చేస్తూ హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ రెడ్డి శ్యామల మేడం, కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్ డిపార్ట్మెంట్ రంగారావు సార్, యూనివర్సిటీ రిజిస్టర్ బట్టు రమేష్ , వైస్ ఛాన్సర్ తంగేడ కిషన్ రావు, గవర్నర్ తమిళసై సౌందరరాజన్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపడం జరిగింది. మనోజ్ కుమార్ గోల్డ్ మెడల్ సాధించడం పట్ల గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.

### 3న జరిగే బిజెపి ప్రజాహిత యాత్రను

## విజయవంతం చేయండి

### ఏబీవీపీ నాయకులు గట్టు సాయిరాం



**జమ్మికుంట, ఫిబ్రవరి 29 (నినాదం న్యూస్)ఫ :** కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ నిర్వహిస్తున్న ప్రజాహిత యాత్ర ను జమ్మికుంట మండల ప్రజలు విజయవంతం చేయాలని ఏబీవీపీ నాయకులు గట్టు సాయిరాం ఒక ప్రకటనలో కోరారు. మార్చి మూడున జమ్మికుంట పట్టణంలో జరిగే ప్రజాహితయాత్రను బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ ఎత్తున పాల్గొని బండి సంజయ్ కి సంఘీభావం తెలపాలని ఆయన కోరారు. కరీంనగర్ ఎంపీగా పార్లమెంటులో తన గళాన్ని వినిపించి నియోజకవర్గం అభివృద్ధి కొరకు ఎన్నో నిధులను తీసుకొచ్చిన గొప్ప మానవతావాది బండి సంజయ్ అని ఆయన అన్నారు. దేశం బాగుండాలంటే కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఉండాలి కరీంనగర్ జిల్లా అభివృద్ధి చెందాలంటే ఎంపీగా బండి సంజయ్ ఉండాలని ఆయన కోరారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కరీంనగర్ ఎంపీగా బండి సంజయ్ ని భారీ మెజార్టీతో గెలిపించి కరీంనగర్ పార్లమెంటు అభివృద్ధికి నిధులు తెచ్చుకోవాలంటే బండి సంజయ్ ని గెలిపించాలని సాయిరాం కోరారు.

# గంజాయి అమ్ముతూ పట్టుబడ్డ నిందితులు ..

### 250 గ్రాముల గంజాయి స్వాధీనం

**కోదాడ, ఫిబ్రవరి 29 (నినాదం న్యూస్):** చదువు మధ్యలో ఆపేసి జల్సాలకు అలవాటు పడి గంజాయి తాగుతూ విక్రయిస్తున్న నిందితులను కోదాడ పట్టణ పోలీసులు గురువారం పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ధర్మావత్ గురుచరణ్ పాల్ టెక్నిక్ వరకు చదివి ప్రస్తుతం కారు డ్రైవర్ గా పని చేస్తున్నాడు. దరావత్ బాలకృష్ణ డిగ్రీ రెండవ సంవత్సరం చదువుడు ప్రవేట్ జాబ్ చేస్తున్నాడు. వీరి ఇద్దరు స్నేహితులు వీరి ఇద్దరికీ చదువుకునేటప్పటి నుండి గంజాయి తాగడం అలవాటు అయినది. వీరు ఇద్దరు విలాసాల కోసం అప్పుడప్పుడు గంజాయి కొనడం అమ్మడం కూడా చేస్తుండగా 2021 నవంబర్ నెలలో బాలకృష్ణ, 2023 డిశంబర్ నెలలో గురుచరణ్ ను కోదాడ టౌన్ పోలీసు వారు పట్టుకొని కేసు నమోదు చేసి జైల్



కు పంపించినారు. వీరు ఇద్దరు జైలు నుండి బయటకు వచ్చిన తరువాత కొన్ని రోజులు మంచిగానే ఉన్నారు. కానీ మర లా కొద్ది రోజుల నుండి ఇద్దరు కలిసి కోదాడ లోని గణేష్ నగర్ కు చెందిన అవిడి రాఘవ వద్ద గంజాయి కొనుగోలు చేసి అందులో కొంత భాగం సేవించి మిగతా గంజాయి ని సేవించే వ్యక్తులకు ఎక్కువ రేటుకు అమ్ముచు వచ్చిన లాభం ఇద్దరు పంచుకునేవారు. గత నాలుగు రోజుల క్రితం ఇద్దరు కలిసి అవిడి రాఘవ వద్ద, సుమారు 250 గ్రాముల గంజాయి ని రూ 2500 రూ .లకు కొనుగోలు చేసి వచ్చి అందు లో కొంత భాగం సేవించి మిగతా గంజాయి అమ్మడానికి తీసుకొని కోదాడలోని మేళ్లచెర్వు ఫ్లై ఓవర్ సమీపంలోని వ్యవసాయ భూమిలోని చింత చెట్టు కింద కు రాగా కోదాడ టౌన్ పోలీ సువారికి సమాచారం తెలిసి మాటు వేసి ఇద్దరినీ అదుపులోకి తీసుకొని వారి వద్ద ఉన్న గంజాయిని స్వాదీనం చేసుకొని కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లుగా తెలి పారు. గురువారం మేజిస్టేట్ ముందు హాజరు పరిచినట్లుగా తెలిపారు. ఇట్టి స్పెషల్ టాస్క్ లో పట్టణ సీఐ టీ.రాము, టౌన్ ఎస్సై ఏ. రంజిత్ రెడ్డి ,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# దేశ భవిష్యత్ కాంగ్రెస్ తోనే

### దేశ భవిష్యత్ కాంగ్రెస్ తోనే మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి





- **తెలంగాణ ప్రజలు ఇందిరమ్మ రాజ్యం కోరుకున్నారు..**
- **మాట నిలబెట్టుకునే సత్తా కాంగ్రెస్ ది..**
- **ఆర్ గ్యారంటీలు పక్కా అమలు చేస్తాం..**
- **పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించండి..**

**ఇల్లందు, ఫిబ్రవరి 29(నినాదం న్యూస్):** దేశ భవిష్యత్ కాంగ్రెస్ తోనే అని రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం స్థానిక జెకె సింగరేణి మైదానంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అధ్యక్షతన నిర్వహించిన మహబూబాబాద్ పార్లమెంటరీ సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇందిరమ్మ రాజ్యంలో అభయహస్తం ఆరు గ్యారెంటీలను పక్కాగా అమలు చేస్తామని,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఆర్టీసీ బస్సుల ద్వారా ఉచిత ప్రయాణాన్ని ప్రవేశపెట్టగా నేటి వరకు 17 కోట్ల మంది మహిళలు రూపాయి ఖర్చు లేకుండా ప్రయాణం చేశారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నవంబర్30 వ తారీఖున జరిగిన ఎన్నికల్లో భారతదేశ ప్రజలందరూ తెలంగాణ వైపు చూశారు. ఆనాడు తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని కాదని రెండు పర్యాయాలు మాయ మాటలు చెప్పే మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుని గెలిపించారు. రెండు పర్యాయాలు తన పరిపాలనలో మాయ మాటలు, దోపిడీని,మోసాన్ని,కుట్రపూరిత నిర్ణయాలను చూసిన తర్వాత మార్పు కావాలని ప్రజలు కోరుకున్నారు. ఆ మార్పు ఎటువైపు ఉంటే బాగుంటుందోనని తెలంగాణ ప్రజలు బాగా ఆలోచించారన్నారు. ఒక మాట ఇస్తే మాటకు విని చూపకుండా ఇచ్చిన మాట నెరవేర్చేది ఒకే ఒక సెక్యులర్ పార్టీ అని ఇందిరమ్మ రాజ్యంలో తప్ప సామాన్య ప్రజలకు మంచి జరగదని తలంచి ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు,యావత్ తెలంగాణ ప్రజలు ఆనాడు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బట్టి,తుమ్మల,తాను మంత్రులుగా ప్రమాణ స్వీకాంశం చేశామన్నారు.

ఇందిరమ్మ రాజ్యం లో అభయ హస్తం ద్వారా సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలలో భాగంగా రెండు గ్యారెంటీలను ప్రవేశపెట్టామన్నారు. అందులో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, ఆరోగ్యశ్రీని ఐదు లక్షల నుండి రూ.10 లక్షలకు పెంచడం జరిగిందన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేదవాడు కార్పొరేట్ హాస్పటల్లో వైద్యం చేసుకునేలా రూ.10 లక్షల రూపాయలు ఇస్తున్న ప్రభుత్వం మన ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన 25 రోజుల్లోనే గత ప్రభుత్వంలో ఆగిపోయిన సంక్షేమ పథకాలను, పేదవారికి ఏమైతే కావాలో ఉద్దేశంతో రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రభుత్వాన్ని ప్రభుత్వ అధికారులు మీ దగ్గరికి పంపి మీకు ఏమైతే సంక్షేమ పథకాలు కావాలో వాటన్నిటిని తెలుసుకొని నిక్షిప్తం చేసి భద్రపరిచి 6 గ్యారంటీలను ఈ ఇందిరమ్మ ప్రభుత్వం ఆచరిస్తుందన్నారు. మరో రెండు గ్యారెంటీలను సైతం ఇవ్వడం జరిగిందన్నారు. దాంట్లో 200 యూనిట్ల ఉచితవిద్యుత్, రూ.500 గ్యాస్ ను ప్రవేశపెట్టామన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన విధంగా రెండు లక్షల రైతు రుణమాఫీ, మొదటి సంవత్సరంలోనే నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నారు.

ప్రభుత్వం ఏర్పడి మూడు నెలలు కాకముందే నిరుద్యోగులకు 25వేల ఉద్యోగాలను ఇచ్చామన్నారు. మెగా డీఎస్సీ ద్వారా నిరుద్యోగులకు 11,062 ఉద్యోగాలను నోటిఫికేషన్ ఇచ్చామన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబాబాద్ నుండి కాంగ్రెస్ నుంచి బరిలో ఉన్న అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పోదెం వీరయ్య,ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి,మువ్వ విజయబాబు,బెల్లయ్య నాయక్, ఎంపీపీ చీకమ్మల నాగరత్నమ్మ,తుళ్లూరు బ్రహ్మయ్య, రామ్ రెడ్డి చరణ్ రెడ్డి, సునీత మంగీలాల్,పట్టణ అధ్యక్షులు దొడ్డ డానియల్, కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

# కొలిమికుంటలో స్వాగతతోరణాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యం



**చొప్పదండి ఫిబ్రవరి 29(నినాదం న్యూస్) :** మండలములోని కొలిమికుంట గ్రామానికి చెందిన మాచర్ల మహిపాల్ దంపతులు వారి తండ్రి మాచర్ల చంద్రయ్య స్మారకార్థం స్వంత ఖర్చులతో గ్రామంలోని బృందావన్ కాలనీకి ఏర్పాటు చేసిన స్వాగత తోరణాన్ని ( కమాన్) స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ప్రారంభించారు. అలాగే ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలనే ఉద్దేశ్యంతో గ్రామస్తులకు 200 మంచినీటి లోహపు సీసాలను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామంపై మక్కువతో మాచర్ల మహిపాల్ ప్రజలకు సేవచేయాలన్న ఆలోచనతో ముందుకు రావడం హర్షించదగ్గ విషయమన్నారు. వారు మున్ముందు మరింతగా సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని వారికి భగవంతుడు అంతటి శక్తిని ప్రసాదించాలని ఆకాంక్షను వ్యక్తం చేశారు. అనంతరం మహిపాల్ దంపతులను ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పురం రాజేశం, పట్టణ అధ్యక్షుడు ముద్దం తిరుపతి, పెరుమాండ్ల గంగన్న, ముద్దసాని రంగన్న, మునిగాల సుధాకర్ గౌడ్, సత్తు శ్రీనివాస్, ఆకుల సురేష్, తాళ్ళపెల్లి శ్రీనివాస గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం



**మహేశ్వరం, ఫిబ్రవరి 29 ( నినాదం న్యూస్)** తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం సందర్భంగా రాష్ట్ర ప్రజాపాలన ప్రభుత్వంలో ప్రజా సంక్షేమమే తమ ప్రథమ లక్ష్యమని డీసీసీ అధికార ప్రతినిధి ఎంపిటిసి ఫోరమ్ జిల్లా అధ్యక్షుడు గూడూరు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం కల్వకుర్తి నియోజక వర్గం కడ్తాల్ మండలం ఈనెల 27 న చేవెళ్ల వేదికగా జరిగిన జనజాతర సభలో ఆరు గ్యారెంటీలో భాగంగా మరో రెండు గ్యారెంటీలు 500 రూపాయలకే వంట గ్యాస్ సిలిండర్, 200యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి గ్యారంటిలు అమలైన సందర్భంగా కడ్తాల్ మండల కేంద్రంలోని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బీచ్యా నాయక్ ఆధ్వర్యంలో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి అభినందనలు తెలుపుతూ పాలాభిషేక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గూడూరు శ్రీనివాస్ రెడ్డి గారు మరియు నాయకులు మాట్లాడుతూ మన తెలంగాణ రాష్ట్ర ప్రజాపాలన ప్రభుత్వంలో ప్రజా సంక్షేమమే తమ మ్నెదటి ప్రాధాన్యమని అన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు 500 రూపాలకే గ్యాస్ సిలిండర్ గృహ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాలను ప్రారంభించిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అభినందనలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ, ప్రజా పాలనలో మహిళలకు బ్రహ్మ రథం పడుతున్నారని, ఇందిరమ్మ రాజ్యంలో ఆరు గ్యారంటీలలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రేషన్ కార్డు ఉన్న వారికి లక్షల ఆరోగ్య భీమా పథకం ఇదివరకే అమలు చేసిందని అన్నారు. ఇప్పుడు 500రూ లకు గ్యాస్ పంపిణీ, 200యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి గ్యారంటిలు కూడా అమలైనవని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన రెండున్నర నెలల్లోనే 4 పథకాలను అమలు చేసిన ఘనత మా కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వానిదే అన్నారు. కచ్చితంగా ఇచ్చిన హామీ ప్రకారం 100 రోజుల్లో అరు గ్యారెంటీలను అమలు చేస్తుంది అని అన్నారు. తెలంగాణలో 10 ఏళ్ల తర్వాత ఇప్పుడే ప్రజా పాలన ప్రారంభమైందని, రాష్ట్రంలో ప్రజాపాలన మరియు సంకీర్ణ ప్రభుత్వ పాలన నడుస్తుందని అన్నారు.

రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో కూడా మా కార్యకర్తల అండతో భారి మెజార్టిలతో అత్యధిక స్థానాలు గెలిచి ఏఐసిసి నాయకులు రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడమే ధ్యేయంగా కృషి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి బీక్యా నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహా ముదిరాజ్, ఎంపిటిసి అద్దాల రాములు, సీనియర్ నాయకులు సేవాదళ్ లక్ష్మయ్య, ఉపాధ్యక్షులు మల్లేష్ గౌడ్, జహంగీర్ అలి, లక్ష్మణ్, మల్లేష్ గౌడ్, సత్యం యాదవ్, శంకర్, రాము, రామకృష్ణ,జవహర్ నాయక్, శ్రీను యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు హీరాసింగ్, క్యామ రాజేష్, ఎర్రోళ్ల శ్రీకాంత్, ఇమ్రాన్ బాబా, బోసు రవి,రమేష్ నాయక్,ప్రవీణ్ గౌడ్,మనికిరణ్, చంద్రశేఖర్, హరి, నరేష్, శ్రీశైలం, మహేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# తహసీల్దార్ ఆధ్వర్యంలో ఘనంగా పౌరహక్కుల దినోత్సవం



**ధర్మారం ఫిబ్రవరి 29 (నినాదం న్యూస్):** గురువారం రోజున మండలంలోని పత్తిపాక గ్రామంలో తహసిల్దార్ అంబటి రజిత అధ్యక్షతన పౌర హక్కుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు, ఈ సమావేశంలో స్థానిక దళితులు మాట్లాడుతూ పత్తిపాక గ్రామ శివారులోని సర్వేనెంబర్ 670 లో ప్రభుత్వ భూములను మాతాతల తండ్రుల నుండి సాగు చేసుకున్న భూమిలో గ్రామ పంచాయతీ అధికారులు క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేశారని దానిని నిరుపేదలమైన మాకు పంచాలని అదేవిధంగా అంబేద్కర్ సంఘ భవనం కొరకు వేసిన షెడ్డు ను తొలగించి రేకులు పైపులను స్వాధనపరుచుకున్నారని వాటిని ఇప్పించి నిరుపేదలమైన మాకు ప్రభుత్వ భూమిని తలా కొంత కేటాయించాలని కోరగా స్పందించిన తాహశీల్దార్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. అధికారులు నాయకులు మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగం ద్వారా పౌరులకు కల్పించిన హక్కులను ఎవరైనా భంగపరిస్తే చట్టపరమైన చర్యలకు బలవుతారని స్వేచ్ఛ స్వాతంత్రపు సమాన హక్కులతో జీవించాలని ప్రతి ఒక్కరూ చదువుకొని అభివృద్ధిలోకి రావాలనిసూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, ఎస్సై టి సత్యనారాయణ, ఎంపీ ఓ రమేష్, ఆర్ఐ అంజయ్య ,డాక్టర్ కిషోర్, సోషల్ వెల్ఫేర్ అధికారి సంపత్, పత్తిపాక ఫ్యాక్స్ చైర్మన్ నోముల వెంకట్ రెడ్డి,ఆన్నడ నరసింహారెడ్డి, బద్దం రవీందర్ రెడ్డి, తెలంగాణ మాదిగ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు సుంచు మల్లేశం, జిల్లా కోకన్వీనర్ పేర్కబానేష్, ఆలిండియా అంబేద్కర్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు:ఏదుల్లఅంజయ్య,గంధం నారాయణ, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల అద్యాక్షులు:కాంపెల్లి జీవన్,ఉపాధ్యక్షుడు:నెరువట్ల మల్లేశం, ప్రచార కార్యదర్శి రెడపాక వినోద్, సీనియర్ దళిత నాయకులు, మోదం పెల్లి లక్ష్మీరాజం, ఏదుల్ల లచ్చయ్య, పెద్ద గంగయ్య, లంక లక్ష్మీ నరసయ్య, చిలుక ఎల్లయ్య, ఆశా వర్కర్లు మహిళలు పాల్గొన్నారు.

# ప్రజలందరూ ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలి



**మహేశ్వరం, ఫిబ్రవరి 29 ( నినాదం న్యూస్):** నేటి ఆధునిక ప్రపంచంలోదూరాలోచనలకు దూరంగా జీవితంలో ఆధ్యాత్మికతను అలవమ్చుకొని భగవంతునికి చేరువ కావాలని హనుమాన్ స్వామి సాలి వీరనాయక్ అన్నారు. గురువారం స్వాములందరూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి ఆశీర్వాదంతో ప్రత్యేక పూజల్లో తీర్థ ప్రసాదాలు అందిస్తూ ఈ సందర్భంగా సాలి వీర నాయక్ స్వామి మాట్లాడుతూ..భక్తులందరూ భక్తిశ్రద్ధలతో పూజించాలన్నారు. దినదిన అభివృద్ధి సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ స్వామి వారిని కుటుంబ సభ్యులతో కలిసి పూజలు నిర్వహించారు.నేటి సమాజంలో ఆధ్యాత్మికతకు చేరువ కావలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అభివృద్ధి భగవంతుడికి భక్తులకు చేరువ చేయడానికి భక్తి పరమైన కార్యక్రమాలతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించేం దుకు సహకారాలు అందజేయడం గొప్ప విషయమన్నారు. ఇలాంటి కార్యక్రమంలో ప్రజలందరూ భక్తిని అలవర్చుకొని ప్రశాంతమైన జీవితాన్ని గడిపేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక భక్తులు అయ్యప్ప స్వాములు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు అభిమానులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాలతో యువత భవిష్యత్ బుగ్గిపాలు

## - అనంతుల సతీష్



**మునగాల,ఫిబ్రవరి 29 (నినాదం న్యూస్):** యువత మాదక ద్రవ్యాలకు బానిసలైన బంగారు భవిష్యత్తును బుగ్గిపాలు చేసుకుం టున్నారని బి.ఎం.ఎస్ జిల్లా కన్వీనర్ అనంతుల సతీష్ గురువారం ఒక పత్రికా ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు.మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని సూచించారు. రాష్ట్రంలో గంజాయి వంటి మాదక ద్రవ్యాల రవాణా అధికంగా జరుగుతుందని పోలీసు యంత్రాంగం దృష్టిసారించి నివారణ చర్యలు చేపట్టాలని,పోలీస్ యంత్రాంగానికి ప్రజలు సహకరించాలని కోరారు. పెడదారి పడుతున్న యువత కు కళాశాలల్లో కౌన్సిలింగ్ ఏర్పాటు చేయించా లని, తల్లిదండ్రులు సైతం పిల్లల ప్రవర్తన పై దృష్టి సారించాలని సూచించారు. యువతను పెడదోవ పట్టిస్తున్న వ్యాపార వర్గాల పై చట్ట పరంగా చర్యలు తీసుకోవాలన్నారు.

## మౌలిక వసతులు కల్పించాలి



**అల్వాల్, ఫిబ్రవరి 29 (నినాదం న్యూస్):** మల్కాజ్ గిరి ఎమ్మెల్యే బోయిన్పల్లి క్యాంపు కార్యాలయంలో మచ్చ బొల్లారం డివిజన్ ఏ ఆర్ కె హెూమ్స్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వాసులు వారి కాలనీ సమస్యల ను ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో కలుసుకున్న పత్రం అందజేశారు. డ్రైనేజీ,నాలా పనులు, పారిశుద్ధ నిర్వహణ చేయించాలని బిటి రోడ్లు, మెయిన్ రోడ్డు మీద కాలినడక నడిచే వృద్ధులు, పాదచారులు కోసం దారి ఏర్పాటు చేయాలని, బస్సు సౌకర్యం కల్పించాలని, కాలనీలో కుక్కల బెడద పలు సమస్యలను పరిష్కరించాలని మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. అందుకుగాను ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు కాలనీవాసులు తెలిపారు. ఈ యెక్క కార్యక్రమంలో ఏఆర్కె హెూమ్స్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వాసులు పి.కే. నాయేర్, శ్రీనివాస్, గోపాల కృష్ణ, శ్రీనివాస్ రావు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పూజ స్టోర్ ప్రారంభించిన కార్పొరేటర్



**అల్వాల్, ఫిబ్రవరి 29 ( నినాదం న్యూస్)** శ్రీబాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో శ్రీ బాలాజీ పూజ స్టోర్‌ను ప్రారంభించిన కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి , బిజెపి సీనియర్ నాయకులు మాధవ్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది నరసయ్య, నరేష్, రఘు పంతులు, శ్రీనివాస్ పంతులు, నిర్వాహకులు నాగరాజు, టిఆర్ఎస్ నాయకులు మల్లేష్ గౌడ్, వి ఎన్ రాజు, పాల్గొన్నారు.

## రాముని పేరుతో బిజెపి ఓట్ల రాజకీయం

- ప్రజల ఓట్లు కావాలి.. ప్రజా సమస్యల వద్దా...?
- బండి సంజయ్, క్షమాపణ చెప్పాలి
- సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి



**భీమదేవరపల్లి ఫిబ్రవరి 29 (నినాదం న్యూస్):** రాముడు ప్రజలందరి వాడని ఓట్ల కోసం బిజెపి మత రాజకీయాలకు తెరతీసిందని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి విమర్శిం చారు. గురువారం మండలంలోని వంగరలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఇటీవల కోహెడ లో మంత్రి పొన్నం ప్రభాకర్ తల్లిపై బిజెపి ఎంపీ బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా తప్పుబట్టారు. పొన్నం ప్రభాకర్ తల్లిపై బండి సంజయ్ మాట్లాడిన మాటలను ఖండించారు. వెంటనే ఎంపీ బండి సంజయ్, మంత్రి పొన్నం ప్రభాకర్ కి బేషరతు గా క్షమాపణ చెప్పాలన్నారు. బిజెపి రాజకీయ లబ్ధి కోసమే రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తుందని ఆరోపించారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో బండి సంజయ్ ఎంపీగా ఉండి ఏ అభివృద్ధి చేశాడో చెప్పాలన్నారు. ప్రజల పక్షాన, ప్రజా సమస్యలు తీర్చాలే కానీ తల్లితో రాజకీయాలు చేయకూడద న్నారు. అన్నం పెట్టే రైతులకు, బిజెపి ప్రభుత్వం సున్నం పెడుతుందని విమర్శించారు. బిజెపి ప్రభుత్వం రైతులకు మద్దతు ధర, నిత్యవసర వస్తువుల ధరల తగ్గింపు,సాగు చట్టాలను అమలు చేయాలని అన్నారు.

# గుడిసే వాసులకు పట్టాలు ఇప్పించండి

### సిపిఐ నేత, మాజీ ఎంఎల్ఎ చాడ వెంకట్ రెడ్డికి గుడిసెవాసుల వినతి

**భీమదేవరపల్లి ఫిబ్రవరి 29 (నినాదం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి తమకు ఇండ్ల పట్టాలు ఇప్పించాలని కోరుతూ సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎంఎల్ఎ చాడ వెంకట్ రెడ్డికి గుడిసెవాసులు విజ్ఞప్తి చేసారు. బుధవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో పర్యటించిన ఆయన కస్తూరీబా గాంధీ బాలికల పాఠశాల సమీపంలో గుడిసె వేసుకుని నివసిస్తున్న పేదలను కలిసారు. ఈ సందర్భంగా గుడిసెవాసులు తమకు ఇండ్ల పట్టాలు, కరెంటు, నీళ్ల వసతి కల్పించేందుకు ప్రభుత్వం మాట్లాడాలని కోరారు. నివాసానికి అవసరమయ్యే సౌకర్యాలు అందించేలా చొరవ చూపాలని, తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని విజ్ఞప్తి చేసారు. చాడ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఇండ్ల పట్టాలు, గుడిసెల వద్ద మౌళిక వసతుల కోసం తప్పకుండా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టేవిధంగా తనవంతు కృషిచేస్తానని హామీ ఇచ్చారు.



అంతకుముందు మండలంలోని ములుకనూరు గ్రామానికి చెందిన వ్యాపారవేత్త పెంటపూర్తి దివాకర్ రెడ్డి ఇటీవల మృతిచెందగా కుటుంబ సభ్యులను రామర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర నమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, కొంగల రాంచంద్రారెడ్డి, మార్పు కృష్ణారెడ్డి, ఆదరి రమేష్, బాలరాజు, మార్పు వంజీవరెడ్డి, కిషన్, నుందు కుమారస్వామి, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## ఇండ్లలో నగలు నగదును చోరీ చేస్తున్న దొంగను పట్టుకున్న అల్వాల్ పోలీసులు

**అల్వాల్, ఫిబ్రవరి 29( నినాదం న్యూస్):** ఇండ్లలో నగలు, నగదు చోరి చేసి పలు మార్లు జైలు కు వెళ్లి వచ్చిన పాత నేరస్తుడిని అల్వాల్ పోలీసులు పట్టుకున్నారు. గురువారం అల్వాల్ పోలీసులు తెలిపిన వివరాల ఈనెల 28 తేదీన పలు ఇండ్లలో నగలు, నగదు చోరి చేసి పలు మార్లు జైలు కు వెళ్లి వచ్చిన పాత నేరస్తుడిని అల్వాల్ పోలీసులు పట్టుకుని జైలుకు తరలించారు. శాలిబండకు చెందిన మహమ్మద్ అవేజ్ అహ్మద్ (42) అనే అతను 2005 సంవత్సరంలో మొదటి సారి చోరి చేసి పోలీస్ లకు చిక్కి జైలుకు వెళ్ళాడు. అనంతరం దొంగతనమే వృత్తిగా హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ పరిదిలోని ఇండ్లలో బంగారం, నగదు దొంగతనాలు చేయడం మొదలుపెట్టాడు. అతని పై 2016 లో మేడిపల్లి పోలీస్ స్టేషన్ లో, 2021 లో కుకట్ పల్లి పోలీస్ స్టేషన్ లో పిడి యాక్ట్ పెట్టినారు. అయిన అతని ప్రవర్తనలో మార్పు రాలేదు. అతను తన తోటి దొంగ అయిన సలాం బిమ్ నారాయణగూడ పోలీస్ స్టేషన్ పరిదిలో దొంగతనం చేసుకొని తీసుకొని వచ్చిన రాయల్ ఎన్ ఫీల్డ్ మోటార్ సైకిల్ పై ఆల్వాల్ పోలీస్ స్టేషన్ పరిది లోని అయ్యప్పనగర్ కాలనీకి వచ్చి ఫిబ్రవరి నెలలో ఒక ఇంట్లో దొంగతనము చేసి బంగారు నగలు మరియు నగదును ఎత్తుకొని వెళ్ళగా, ఆల్వాల్ పోలీస్ చాక చక్యంగా మహమ్మద్ అవేజ్ అహ్మద్ అలియాస్ అహ్మద్ అలియాస్ సలాంను మరియు సలాంబింలను ఆల్వాల్ పోలీస్ వారు పట్టుకొని జైలు కు పంపారు. ఇతను సరూర్ నగర్ మరియు మేడిపల్లి పోలీస్ స్టేషన్ లలో చేసిన దొంగతనాలను చేసిన కేసులను కూడా ఒప్పుకున్నాడు. ఇప్పటి వరకు అతని పై 100 కు పైగా దొంగ తనం కేసులు నమోదు అయి ఉన్నాయని అల్వాల్ పోలీసులు వెల్లడించారు.

## యంవీయస్సార్ కళాశాలలో డ్యాప్కామ్-24 అంతర్జాతీయ సదస్సు వేడుకలు






**మహేశ్వరం, ఫిబ్రవరి 29 (నినాదం న్యూస్):** నాదర్ గుల్ లోని ప్రముఖ ఇంజనీరింగ్ కళాశాల యంవీయస్సార్ లో డేటా అక్విసిషన్ ప్రాసెసింగ్ అండ్ కమ్యూనికేషన్-24 అంశంపై జరుగుతున్న మూడు రోజుల అంతర్జాతీయ సదస్సును ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉస్మానియా విశ్వ విద్యాలయం రిజిస్ట్రార్ ప్రొ. పి లక్ష్మీనారాయణ హాజం య్యారు. అతిథులుగా మాతృశ్రీ ఎడ్యుకేషన్ సొసైటీ చైర్మన్ కేవీఆర్ కశ్యప్ ,లక్ష్మీనారాయణ అతిథు లతో కలిగి జ్యోతిప్రజ్వలనతో ప్రారంభించారు.ప్రొ. లక్ష్మీ నారాయణ మాట్లా డుతూ యంవీయస్సార్ సీయస్సీలో అంతర్జాతీయ స్థాయిలో గొప్ప సదస్సును పారంభించడం గర్వకారణమన్నారు, యాజ మాన్యాన్ని, హెచ్ఓడి ప్రొ.ప్రసన్న కుమార్ ఆధ్వర్యంలోని డ్యాప్కామ్-24 కమిటి అందరినీ అభినందించారు. ఈ కార్యక్రమానికి చీఫ్ ప్యాట్రన్స్ గా చైర్మన్ కేవీఆర్ కశ్యప్ ,సెక్రటరీ డా.కేపీ శ్రీనివాస్ రావు , ప్యాట్రన్స్ గా కళాశాల ప్రిన్సిపాల్ డా. జి కనకదుర్గ , వైస్ ప్రిన్సిపాల్ ప్రొ.యస్జీయస్ మూర్తీ వ్యవహరించారు. కాన్ఫరెన్స్ చైర్ పర్సన్ గా సీయస్ఇ హెచ్ఓడి ప్రొ. ప్రసన్నకుమార్, కార్యక్రమ చైర్ పర్సన్స్ గా ప్రొ. సంధ్య, ప్రొ. రాజేష్ కులకర్ణి, ప్రొ. డి శిరీష వ్యవహరించారు. ఈ కాన్ఫరెన్స్ ముఖ్య ఉద్దేశ్యం, ఇటీవలి సాంకేతికతను దృష్టిలో ఉంచుకోవడం, సముపార్జనతో సహా డేటా విశ్లేషణ యొక్క అన్ని దశలలో పురోగతి,ప్రాసెసింగ్ కమ్యూనికేషన్. సముపార్జన సెన్సార్లలో పురోగతితో పాటుమెరుగైన నిల్వ మరియు గణన సామర్థ్యాలు, పురోగతిని ప్రేరేపించాయి. సైద్ధాంతిక అధ్యయనాలు మరియు అత్యాధునిక నిజ-సమయ అనువర్తనాలు పెద్దవిగా ఉంటాయి డేటా వాల్యూ మ్‌లు. ఇది కొత్త సవాళ్లను పరిశోధించడానికి పరిశోధకులను బలవంతం చేస్తుంది. సంప్రదాయ విధానాలు పెద్దగా వ్యవహరించే సామర్థ్యం లేని చోట ఎదుర్కొంది, డేటా యొక్క సంక్లిష్టమైన కొత్త రూపాలు. కాన్ఫరెన్స్ ఇటీవలి వాటిని ప్రదర్శిస్తుంది. పరిశోధనలో ముందంజలో ఉన్న రంగాలలో విజయాలు మరియు అభివృద్ధి ఇంటెలిజెంట్ డేటా హ్యాండ్లింగ్, రిప్రజెంటే షన్ లెర్నింగ్, మల్టీమోడల్ డేటాతో సహా ప్రాసెసింగ్, 5జీ నెట్‌వర్క్ టెక్నాలజీలు, సమాంతర లేదా పంపిణీ చేయబడిన డేటా నిల్వ , విశ్లేషణ, క్వాంటం కమ్యూనికేషన్స్ మరియు కంప్యూటింగ్ మొదలైనవి. అదనంగా, వ్యాసాలుమెడిసిన్, రిమోట్ సెన్సింగ్, సెక్యూరిటీ డొమైన్‌లలో కొత్త అప్లికేషన్‌లను వివరిస్తుంది. ఆధునిక సమాజం ప్రస్తుత అవసరాలను పరిష్కరించే నిఘా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ మరియు డీప్ లెర్నింగ్, ఎవల్యూషనరీ అల్గోరిథంలు ఆప్టిమైజేషన్ మొదలైనవి కూడా సమావేశంలో చేర్చబడతాయి. ఈ కార్యక్రమానికి అతిథిగా వచ్చిన రుమేనియా దేశం, గలాటి యూనివర్సిటీకి చెందిన ప్రొఫసర్ మొరారు లుమినిటా మూడురోజులపాటు సదస్సును పర్యవేక్షిస్తారు. డా. సంధ్య మాట్లాడుతూ.. ఈ సధస్సుకు దేశవిదేశాలనుండి మొత్తం 600 మంది రచయితలు, 200 పేపర్లు సమర్పించగా చివరగా 32 పేపర్లు టేలర్ అండ్ ఫ్రాన్సిస్ మరియు 23 పేపర్లు యూజీసీ కి సెలెక్ట్ అయ్యాయని తెలిపారు. ఈ మూడు రోజులు పేపర్ ప్రజెంటేషన్ పొస్టర్ ప్రెజెంటేషన్లు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మాతృశ్రీ ఎడ్యుకేషన్ సొసైటీ కోశాధికారి జూపూడి సుధాకర్, జాయింట్ సెక్రటరీ-1 వాసుదేవరావు, జాయింట్ సెక్రటరీ-2 పార్థసారధి , మెంబర్లు హిరణ్మయి, ఉమాదేవి పాల్గొని సదస్సు నిర్వాహకులను అభినందించారు. సదస్సుకు ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రొఫేసర్లు డా. సుధ , డా. సురేష్ లోఖండే ,డా. వెంకటదాస్ మరియు వివిధ రాష్ట్రాలు, యూనివర్సిటీలకు చెందిన ప్రొఫేసర్లు, డీఆర్డీఓ సైంటిస్టులు పేపర్ ప్రజెంటేషన్ లను పర్యవేక్షించారు.కార్యక్రమంలో హెచ్ఓడీలు, టీచింగ్ నాన్ టీచింగ్ స్టాఫ ,విద్యార్థులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాద బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే



**మునగాల,ఫిబ్రవరి 29 (నినాదం న్యూస్):** మోతే మండలం హుస్సేనాబాద్ గ్రామంలో మిర్చి తోటలో పనికి ఆటోలో వెళుతూ సూర్యాపేట ఖమ్మం నేషనల్ హైవే మోతే శివారులో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాద బాధితులను, మృతుల కుటుంబాలను మునగాల మండలం విజయ రాఘవాపురం(రామసముద్రం), రేపాలలో గురువారం సాయంత్రం కోదాడ ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... రోజువారి పూరి కోసం వెళుతూ రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందిన బాధిత కుటుంబాలకు, గాయాల పాలైన వ్యక్తులను నా బాధ్యతగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి, కచ్చితంగా సాయం చేస్తానని హామీ ఇచ్చారు. దయచేసి చేతులెత్తి జోడిస్తున్న ప్రయాణ సమయంలో జాగ్రత్తలు పాటించండి... అత్రుతగా, అశ్రద్ధగా, మితిమీరిన సంఖ్యలో వాహనాల్లో ప్రయాణించకండి... కొంచెం ఆలోచన చేయండి.... ఈ ప్రమాద ఘటనలో మృతి చెందిన, గాయాల పాలైన కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. రోడ్డు ప్రమాద బాధితుల పూర్తి వివరాలను సేకరించాలని మునగాల కాంగ్రెస్ శ్రేణులకు, అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మునగాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లేపల్లి వెంకటేశ్వర్లు, సోమపంగు మోహన్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిశీలన చేపట్టాలి

**- కలెక్టర్ అద్వైత్‌కుమార్**



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 29 (నినాదం న్యూస్):** ధరణి క్రింద స్వీకరించిన పెండింగ్ దరఖాస్తుల పరిశీలన కార్యక్రమాన్ని చేపట్టాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. గురువారం సమీకృత జిల్లా అధికారుల భవన సముదాయం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిశీలన కార్యక్రమం పై అదనపు కలెక్టర్ డేవిడ్ ఆధ్వర్యంలో రెవెన్యూ సర్వే అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రెవెన్యూ అధికారులు బృందంగా ఏర్పడి ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిశీలన కార్యక్రమం చేపట్టాలని క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ వాస్తవాలను పరిగణనలోకి తీసుకొని నివేదికలు అందజేయాలన్నారు. సంవత్సర కాలంగా పెండింగ్లో ఉన్న దరఖాస్తులన్నీ స్వయంగా పరిశీలన చేయాలని తహసిల్దార్ తుది నివేదిక ఇవ్వాలన్నారు. క్షేత్రస్థాయిలో పర్యటించే బృందంలో తహసిల్దార్, సర్వేయర్, పంచాయతీ సెక్రెటరీ, ఆర్ఐ తప్పనిసరిగా ఉండాలన్నారు. జిల్లాలో కేసముద్రం గూడూరు మహబూబాబాద్ నెల్లికుదురు తదితర మండలాలలో పెండింగ్ దరఖాస్తులు ఎక్కువగా ఉన్నట్లు తెలియజేశారు. అధికారులు సమగ్ర నివేదికకు క్షేత్రస్థాయిలో పర్యటించి దరఖాస్తులను పరిష్కరించాల్సి ఉందన్నారు. ఈ సమావేశంలో డిఆర్డిఏ పిడి పురుషోత్తం, ఏడి సర్వేయర్ నరసింహమూర్తి, తహసిల్దారులు, డిప్యూటీ తహసిల్దారులు తదితరులు పాల్గొన్నారు.

### నేటి ఛలో మేడిగడ్డ ఏర్పాట్ల ను పరిశీలించిన

# జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 29 నినాదం న్యూస్ :** కాళేశ్వరం పై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న విష ప్రచారాన్ని తిప్పి కొట్టడానికి ప్రజలకు వాస్తవాలను వివరంచడానికి మార్చి 1 చలో మేడిగడ్డకు బి ఆర్ ఎస్ పార్టీ పిలుపునిచ్చింది.పార్టీ కి చెందిన ఎంపీ లు,ఎమ్మెల్యే లు, ఎమ్మెల్సీ లు, మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, జడ్పీ చైర్మన్లు,డీసీసీబీ చైర్మన్లు, పార్టీ నాయకులు మరియు ప్రజాప్రతినిధులతో తెలంగాణ భవన్ నుండి కాళేశ్వరం ప్రాజెక్టు లో అంతర్భాగం అయిన మేడిగడ్డ కు బయలు దేరుతున్నారు.ఈ సందర్భంగా రేపటి బీఆర్ఎస్ పార్టీ నాయకుల కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం బ్యారేజుల పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షించిన మంథని మాజీ శాసనసభ్యులు, ప్రస్తుత పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ గారు, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ మరియు భీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బాలమల్లు ,గెల్లు శ్రీనివాస్, వాసుదేవ రెడ్డి,జక్కు రాకేష్ మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మేడారం సమ్మక్క సారక్క తల్లిని దర్శించుకున్న హరీష్ నాయక్

**-కేసముద్రం మాజీ బిఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఏఎంసి డైరెక్టర్ హరీష్ నాయక్**



**కేసముద్రం ఫిబ్రవరి 29 (నినాదం న్యూస్):** ఈరోజు తిరుగు వారం సందర్భంగా మేడారం సమ్మక్క సారక్క తల్లిని దర్శించుకోవడానికి వెళ్తున్న మార్గ మధ్యలో గట్టమ్మ దేవాలయం దేవతకు దర్శించుకోవడం జరిగింది కేసముద్రం ప్రజలు సుఖశాంతులతో ఉండాలని గట్టమ్మ ఆశీస్సులు అందరికీ ఉండాలని సమ్మక్క సారక్క తల్లిని కేసముద్రం మండలంతెరాస మాజీ మండల అధ్యక్షుడు మరియు మాజీ మార్కెట్ డైరెక్టర్ జాటోత్ హరీష్ నాయక్ దర్శించుకున్నారు.

# గొర్రెలైనా ఇవ్వండి.. డీడీలైనా వాపస్ చేయండి

**-యూనిట్లు అందని గొల్ల, కురుమల డిమాండ్..**

**-ఉప్పరపల్లి గ్రామంలో చుట్టూ పదక్షిణలు చేసి**

**-రూ. 3 వడ్డీకి అప్పుతెచ్చి కట్టామని ఆవేదన**

**-అయ్యా సార్ గొల్ల సోదరులను కాపాడండి**



**కేసముద్రం ఫిబ్రవరి 29 (నినాదం న్యూస్):**
కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామంలోనీ బాలవికాస వాటర్ ప్లాంట్ సెంటర్లో గొర్రెల మేకల కాపరిదారుల సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం గొర్రెలైన ఇవ్వాలని లేదా డబ్బులైన ఇవ్వాలని అదేవిధంగా గొర్రెలు మేకలు మేపుకోవడానికి గ్రామంలో 10 ఎకరాల భూమి కేటాయించాలని వీటితోపాటు చెరువు కట్ట తుమ్మలు చెరువు శిఖం తుమ్మలు ఎస్సారె-స్పీ కాలువలకు ఉండబడిన చెట్లను మేపుకునే విధంగారాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వాలని కోరుతూ ప్లే కార్డ్స్ ప్రదర్శించడం జరిగింది.ఈనాటి ఈకార్యక్రమం లో పాల్గొన్నవారు కంచ వెంకన్న మెండే వెంకన్న రాజబోయిన యాదగిరి కంచ వీరయ్య రాజబోయిన యాక స్వామి వీరబోయిన రవి రాజబోయిన నరేష్ రాజబోయిన సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 1నుంచి మార్చి 9 వరకు ధరణి దరఖాస్తులు పరిష్కరించాలి

**-కలెక్టర్ భవేశ్ మిశ్రా**



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 29 నినాదం న్యూస్ :**

ధరణి పెండింగ్ దరఖాస్తులు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తెలిపారు. గురువారం ధరణి, మ్యూటేషన్, భూముల ప్రజావాణి ఫిర్యాదులు పరిష్కారంపై కలెక్టరేట్ లో తహసీల్దార్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మ్యూటేషన్ ప్రక్రియలో జాగ్రత్తగా వ్యవహరించాలని చెప్పారు. ముటేషన్ దరఖాస్తులు క్షేత్రస్థాయిలో విచారణ చేయాలని చెప్పారు. ఏ కారణం చేత దరఖాస్తు తిరస్కరిస్తున్నామో వివరాలను దరఖాస్తు దారునికి తెలియచేయాలని చెప్పారు. విచారణ ప్రక్రియలో అభ్యన్తరాలు తెలిపిన వ్యక్తులకు నోటీసులు జారీ చేయాలని చెప్పారు. మ్యూటేషన్ చేయుటలో మరణించిన వ్యక్తి మరణ ధ్రువీకరణ, కుటుంబ సభ్యుల వాంగ్మూలం తీసుకోవాలని చెప్పారు. క్షేత్ర స్థాయిలో విచారణకు గ్రామ పంచాయతి కార్యదర్శులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, నాయబ్ తహసీల్దార్లు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ లు సేవలు వినియోగించుకోవాలని చెప్పారు. విచారణ జరిపిన అధికారుల వివరాలను నమోదు చేయాలని చెప్పారు. ఏదేని అబ్యంతరాలు వస్తే తన దృష్టికి తేవాలని చెప్పారు. ప్రత్యేక డ్రైవ్ చేపట్టి ధరణి దరఖాస్తులు మార్చి 9 వ తేదీ నాటికి పూర్తి చేయాలని తహసీల్దార్లను ఆదేశించారు.ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అన్ని మండలాల తహసీల్దార్లు, సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

# లీప్ అ"పూర్వ విద్యార్థుల" ఆత్మీయ సమ్మేళనం

**-1990-91 బ్యాచ్ సమ్మేళనం ప్రత్యేకం**
**-లీప్ సమ్మేళనం గా లిఖించతగిన ఘట్టం**
**-దేశ విదేశాలనుండి స్నేహితుల రాక**




**కేసముద్రం ఫిబ్రవరి 29 (నినాదం న్యూస్):**
కేసముద్రం స్టేషన్ లోని జెడ్పీ హై స్కూల్ లో 10 వ తరగతి చదివిన 1990-91 సం పూర్వవిద్యార్థులు ప్రతి ఫిబ్రవరి 29 న సమ్మేళనం చేసుకొనటం..దాని కొరకు ఎదురు చూస్తూ..దేశ విదేశాలలో స్థిరపడిన స్నేహితులు ఇక్కడకు వచ్చి చిన్ననాటి స్నేహితులతో అనుభూతులను పంచుకొనటం..అంతా ఎంతో అద్భుత ఘట్టంగా ఆ బ్యాచ్ స్నేహితులకు ఆనవాయితీగా మారిన ఈ ప్రక్రియ ఎంతో మందికి ఆదర్శంగా నిలిచింది.ఫిబ్రవరి 29 వస్తుందంటే చాలు ఆ బ్యాచ్ మొత్తానికి అదొక పండుగ. తమ స్నేహితుల లో ఏ ఒక్కరికైన. ఏదైనా ఆపద వచ్చిందంటే ఒకేసారి మిత్రులంతా స్పందించి అతనికి చేయూతనిస్తున్నరు. ఆనందానికైన ఆపదకైన అందరూ ఒక్కటిగా మారి స్పందిస్తున్న తీరు అమోఘం. తమ స్నేహితుల లో నిరుపేద ఇంట్లో ఆడపిల్ల పెళ్లి కి కానీ, పేద స్నేహితుడి అనారోగ్య విషయం లో కానీ, మరి ఏ ఆపదకు కానీ 1990-91 పదవ తరగతి బ్యాచ్ వాట్స్ అప్ గ్రూప్ లో ఒక మెసేజ్ చేస్తే చాలు, ప్రతి మిత్రుడికి అదొక భరోసా. స్విట్జర్ లాండ్, అమెరికా, దుబాయ్ లలో స్థిర పడిన మిత్రులు లక్షలలో ప్రయాణ ఛార్జ్ లు వెచ్చించి స్నేహితులను కలవటానికి వస్తున్నారంటే, ఆ స్నేహం లోని మాధుర్యాన్ని ఎంతగా ఆస్వాదిస్తున్నారో అర్థం అవుతుంది. 2004 నుంచి ప్రతీ నాలుగేళ్లకో సారి వచ్చే ఫిబ్రవరి 29న ఈ బ్యాచ్ పూర్వవిద్యార్థుల సమ్మేళనం నిర్వహిస్తున్నారు. వివిధ ప్రాంతాల నుంచి, విదేశాల నుంచి. వచ్చిన సుమారు130 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ సారి స్విట్జర్ లాండ్ నుండి వచ్చిన తాటికొండ కిషోర్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అప్పటి స్నేహితు లను కలుసుకొని తమ జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఆటపాటలతో ఆనందంగా గడిపి మధుర అనుభూతులను తమవెంట తీసుకు వెళ్లారు. నాలుగేళ్లకొకసారి వచ్చే ఈ రోజుకోసం తామంతా ఎదురు చూస్తుంటామని పలు వురు విద్యార్థులు తెలిపారు. ఈ కార్యక్రమం కునిర్వహకులుగా నల్లా కిరణ్ కుమార్, చిత్తరి బాలరాజు , రాపోలు రమేష్, ,మునికుంట్ల కన్నయ్య, పసిక నాగిరెడ్డి, నవాజ్ అహ్మద్,పాసికంటి శ్రీనివాస్ సంజేపల్లి శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ ఉష, తులసి, మాధవి లత, మహేశ్వరి, తదితరులు పాల్గొన్నారు

# కరీంనగర్‌కు రాపిడ్ యాక్షన్ ఫోర్స్ బలగాల రాక

**-సమీక్ష సమావేశం నిర్వహించిన పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఐపీఎస్**



**కరీంనగర్, ఫిబ్రవరి 29(నినాదం న్యూస్ ):**
ఫమిలైసెషన్ ఎక్సర్ సైజ్ లో భాగంగా బి-99 రెజిమెంట్ రాపిడ్ యాక్షన్ ఫోర్స్ బలగాలు బుధవారం నాడు కరీంనగర్ చేరుకున్నాయి. కరీంనగర్ కమిషనరేట్ లో వీరి సేవలందించనున్నారు.కరీంనగర్ కు విచ్చేసిన ఆర్.ఏ.ఎఫ్ బలగాలతో కమీషనరేట్ కేంద్రంలోని కాన్ఫరెన్సు హాల్ నందు గురువారం నాడు కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఐపీఎస్ పరిచయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ వారు ఇక్కడనిర్వహించాల్సిన విధుల గురించి పలు సూచనలు చేసారు. కమీషనరేట్ వ్యాప్తంగా పలు సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించామని ఆయా ప్రాంతాల్లో ఫ్లాగ్ మార్చ్ , రూట్ మార్చ్ లునిర్వహించేలా, పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు ఆయుధాల ప్రదర్శన , కళాశాలల్లో విద్యార్థులతో సమావేశాలు నిర్వహించేలా ప్రణాళిక రూపొందించామన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రాపిడ్ యాక్షన్ ఫోర్స్ బలగాల సేవలు వినియోగించనున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ అడిషనల్ కమాండెంట్ బిస్వ రంజన్ సాహు అడిషనల్ డీసీపీ లు సి రాజు, ఏ లక్ష్మీనారాయణ , ఏసీపీలు శ్రీనివాస్, నరేందర్, విజయకుమార్, ఇన్స్పెక్టర్ లు రవీంద్ర రోషన్ ఆర్.ఏఏ నారాయణ్ ఆర్ఏ.ఎఫ్ సృజన్ రెడ్డి , సరిలాల్, వెంకటేష్, శ్రీనివాస్ ,శేఖర్ బాబు , శ్రీధర్ రెడ్డి , సురేష్, ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# వెలిచాల ఓ పొలిటికల్ టూరిస్ట్

**-నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడితే మంచిది**
**-ఎంపీ బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను వక్రీకరించి రాజకీయం చేస్తున్నారు**
**-బిజెపి కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు**



**కరీంనగర్, ఫిబ్రవరి 29(నినాదం న్యూస్ ):**
కాంగ్రెస్ నేత వెలిచాల రాజేందర్ రావు ఓ పొలిటికల్ టూరిస్ట్ లాంటి నాయకుడని, ఆయన ప్రజల సమస్యల కోసం ఏనాడూ కొట్లాడింది ఏదీ లేదని , కేవలం అధికారకాంక్షతోనే రాజకీయ పార్టీలో కొనసాగుతున్నారని , ఎన్నికల సమయంలోనే హడావిడి చేస్తూ కనపడతారని, గతంలో పి ఆర్ పి, బి ఆర్ ఎస్, ప్రస్తుతం కాంగ్రెస్ లో అదే హడావిడి చేయడానికి ప్రయత్నం చేస్తు, ఎంపీ బండి సంజయ్ కుమార్ పై వెలిచాల రాజేందర్ రావు అనవసర వ్యాఖ్యలు చేస్తున్నారని బిజెపి కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు విమర్శించారు. గురువారం కరీంనగర్లో ఆయన మాట్లాడుతూ, అయోధ్య రాముని అంశంలో కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకంగా ఉందని, రాముని కించపరుస్తూ అనమసర రాజకీయాలు చేస్తుంది కాంగ్రెస్ పార్టేనన్నారు. హిందువుల ఆరాధ్య దైవం అయోధ్య రాముని జన్మస్థలంపై అనవసర వ్యాఖ్యలు చేస్తున్న వారికి తగిన రీతిలో సమాధానం చెప్పారని, దీనిని కాంగ్రెస్ నేతలు తమకు ఎందుకు ఆపాదించుకొని, పనికిమాలిన రాజకీయాలు ఎందుకు చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన విండో డైరెక్టర్ సంజీవ్ సాగర్



**వనపర్తి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 29(నినాదం న్యూస్)** వనపర్తి మండల పరిధిలోని రాజనగరం గ్రామానికి చెందిన సింగిల్ విండో 12 వార్డు డైరెక్టర్ సంజీవ్ సాగర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. గురువారం హైదరాబాదు గాంధీభవనకు వెళ్లి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షు డు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. చిన్నారెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ ఆయన పార్టీలోకి ఆహ్వానించారు. రాజనగరం మాజీ సర్పంచ్ కృష్ణయ్య, సింగిల్ విండో ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపిలో చేరిన బిఆర్ఎస్ ఎంపీ జడ్పీ చైర్మన్ సహా పలువురి చేరికలు




**వనపర్తి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 29(నినాదం న్యూస్):**
బిజెపిలో చేరిన నాగర్ కర్నూల్ సిట్టింగ్ పార్లమెంట్ సభ్యులు రాములు, ఆయన కుమారుడు భరత్ ప్రసాద్, వనపర్తి జెడ్పీ చైర్మన్ రాకాసి లోకనాథ్ రెడ్డి నాగర్ కర్నూల్ డిసిసిబి డైరెక్టర్ జక్కా రఘునందన్ రెడ్డి, వనపర్తి మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి గురువారం న్యూఢిల్లీ బిజెపి జాతీయ కార్యాలయంలో కేంద్రమంత్రి రాజీవ్ చంద్రశేఖర్,జాతీయ ప్రధాన కార్యదర్శి తెలంగాణ రాష్ట్ర బిజెపి ఇంచార్జ్ తరుణ్ చుగ్ , డాక్టర్ కె లక్ష్మణ్ బిజెపి ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డీకే అరుణ బిజెపి జాతీయ ఉపాధ్యక్షులు లక్ష్మణ్ సమక్షంలో బీజేపీ లోకి చేరిన నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు పోతుగంటి రాములు కల్వకుర్తి జడ్పిటిసి పోతుగంటి భరత్ ప్రసాద్ వనపర్తి జడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి డిసిసిబి డైరెక్టర్ జక్కా రఘునందన్ రెడ్డి , పురుషోత్తం రెడ్డి . వారందరికీ బిజెపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## రూరల్ పోలీసుల కస్టడీలో నందెల్లి మహిపాల్



**కరీంనగర్, ఫిబ్రవరి 29(నినాదం న్యూస్ ):**
కరీంనగర్ కొత్తపల్లికి చెందిన భూమి విషయంలో నకిలీ ధ్రువపత్రాలు సృష్టించి, అక్రమంగా భూ ఆక్రమణకు పాల్పడ్డ కేసులో నిందితుడిగా ఉన్న నందెల్లి మహిపాల్ ఫిబ్రవరి 20 వ తేదీన అరెస్టు కాబడి జైల్లో ఉన్న విషయం విధితమే. అయితే ఈ కేసుకు సంబంధించిన విచారణ కొరకై కరీంనగర్ కొత్తపల్లి పోలీసులు గురువారం నాడు ఉదయం 10:30 గంటల నుండి, శుక్రవారం ఉదయం 10:30 గంటల వరకు కోర్టు ద్వారా 24 గంటల పోలీస్ కస్టడీలోకి తీసుకున్నారు.నిందితుడిగా ఉన్న నందెల్లి మహిపాల్ నుండి కీలక సమాచారం సేకరించేందుకు పోలీసులు నాలుగు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి, ఏకకాలంలో నాలుగు చోట్ల అతనితోపాటు అతడి సహచరులకు చెందిన జ్యోతి నగర్, శర్మ నగర్, ముకరాంపురలలోని మూడు ఇల్లు ఒక ఆఫీసులో సోదాలు నిర్వహించి, దాదాపు 6 గంటలు శ్రమించి పలు కీలక డాక్యుమెంట్లను స్వాధీనపరచుకున్నారు.

### అత్యంత భక్తిశ్రద్ధలతో.. వైభవంగా

# దేవతామూర్తుల విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాలు



**మిర్యాలగూడ ఫిబ్రవరి 29 (నినాదం న్యూస్ ):** మిర్యాలగూడ మండలంలోని గోగువారిగూడెంలో ఈనెల 27 నుండి ప్రతిష్ట నాపన చార్య బ్రహ్మశ్రీ తాటిపాముల నరసింహమూర్తి, పుల్లభట్ల శివరామశర్మల పర్యవేక్షణలో నిర్వహిస్తున్న జీవ ధ్వజ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమం లో భాగంగా గురువారం మండప దేవత పూజలు, ప్రాతరౌపాషణ, హెూ మాధి కార్యక్రమాలు, గర్త,రత్న, ధాతు బీజన్యాసములతో పాటు యంత్ర స్థాపన, విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమాలు అత్యంత భక్తిశ్రద్ధలతో, కోలాహాలంగా పండుగ వాతావరణం లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవతామూర్తులకు జలాధివాసం, ధాన్యాధికారం నిర్వహించి భక్తుల సందర్శనార్థం ఉం చి నవధాన్యాలతో జీవద్వజ ప్రతిష్టాపన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి మిర్యాలగూడ ఎమ్మెల్యే దంపతులు బత్తుల లక్ష్మారెడ్డి సతీమణి మాధవి, తనయుడు బత్తుల సాయి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాయం ఉపేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు, నాయకులు శంకర్ రెడ్డిలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కరరావు, తిప్పన విజయ సింహారెడ్డి, రైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షులు చింత రెడ్డి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. గ్రామంలో పండుగ వాతావరణం, జీవద్వజస్తం ప్రతిష్టాపన కార్యక్రమాలను పురస్కరించుకొని గత మూడు రోజులుగా బంధుమిత్రుల , ఆ ఊరి ఆడపడుచుల రాకతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. సంప్రదాయ బద్ధంగా, వేద పండితుల వేద మంత్రోచ్ఛరణ మధ్య అత్యంత భక్తి శ్రద్ధలతో పుణ్య దంపతులు యజ్ఞ యాగాదులు నిర్వహించి, హెూమాధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు

# దేశ భవిష్యత్ కాంగ్రెస్‌తోనే సాధ్యం







**-మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**
**-తెలంగాణ ప్రజలు ఇందిరమ్మ రాజ్యం కోరుకున్నారు..**
**-మాట నిలబెట్టుకునే సత్తా కాంగ్రెస్ ది..**
**-ఆర్ గ్యారంటీలు పక్కా అమలు చేస్తాం..**
**-పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించండి..**

**ఇల్లందు,ఫిబ్రవరి 29(నినాదం న్యూస్):** దేశ భవిష్యత్ కాంగ్రెస్ తోనే అని రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం స్థానిక జెకె సింగరేణి మైదానంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అధ్యక్షతన నిర్వహించిన మహబూబాబాద్ పార్లమెంటరీ సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇందిరమ్మ రాజ్యంలో అభయహస్తం ఆరు గ్యారెంటీలను పక్కాగా అమలు చేస్తామని,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఆర్టీసీ బస్సుల ద్వారా ఉచిత ప్రయాణాన్ని ప్రవేశపెట్టగా నేటి వరకు 17 కోట్ల మంది మహిళలు రూపాయి ఖర్చు లేకుండా ప్రయాణం చేశారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నవంబర్30 వ తారీఖున జరిగిన ఎన్నికల్లో భారతదేశ ప్రజలందరూ తెలంగాణ వైపు చూశారు. ఆనాడు తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని కాదని రెండు పర్యాయాలు మాయ మాటలు చెప్పే మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుని గెలిపించారు. రెండు పర్యాయాలు తన పరిపాలనలో మాయ మాటలు,దోపిడీని,మోసాన్ని,కుట్రపూరిత నిర్ణయాలను చూసిన తర్వాత మార్పు కావాలని ప్రజలు కోరుకున్నారు. ఆ మార్పు ఎటువైపు ఉంటే బాగుంటుందోనని తెలంగాణ ప్రజలు బాగా ఆలోచించారన్నారు. ఒక మాట ఇస్తే మాటకు విని చూపకుండా ఇచ్చిన మాట నెరవేర్చేది ఒకే ఒక సెక్యులర్ పార్టీ అని ఇందిరమ్మ రాజ్యంలో తప్ప సామాన్య ప్రజలకు మంచి జరగదని తలంచి ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు,యావత్ తెలంగాణ ప్రజలు ఆనాడు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బట్టి,తుమ్మల,తాను మంత్రులుగా ప్రమాణ స్వీకాంశం చేశామన్నారు. ఇందిరమ్మ రాజ్యం లో అభయ హస్తం ద్వారా సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలలో భాగంగా రెండు గ్యారెంటీలను ప్రవేశపెట్టామన్నారు. అందులో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, ఆరోగ్యశ్రీని ఐదు లక్షల నుండి రూ.10 లక్షల కు పెంచడం జరిగిందన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేదవాడు కార్పొరేట్ హాస్పటల్లో వైద్యం చేసుకునేలా రూ.10 లక్షల రూపాయలు ఇస్తున్న ప్రభుత్వం మన ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన 25 రోజుల్లోనే గత ప్రభుత్వంలో ఆగిపోయిన సంక్షేమ పథకాలను, పేదవారికి ఏమైతే కావాలో ఉద్దేశంతో రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రభుత్వాన్ని ప్రభుత్వ అధికారులు మీ దగ్గరికి పంపి మీకు ఏమైతే సంక్షేమ పథకాలు కావాలో వాటన్నిటిని తెలుసుకొని నిక్షిప్తం చేసి భద్రపరిచి 6 గ్యారంటీలను ఈ ఇందిరమ్మ ప్రభుత్వం ఆచరిస్తుందన్నారు. మరో రెండు గ్యారెంటీలను సైతం ఇవ్వడం జరిగిందన్నారు. దాంట్లో 200 యూనిట్ల ఉచితవిద్యుత్, రూ.500 గ్యాస్ ను ప్రవేశపెట్టామన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన విధంగా రెండు లక్షల రైతు రుణమాఫీ, మొదటి సంవత్సరంలోనే నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నారు. ప్రభుత్వం ఏర్పడి మూడు నెలలు కాకముందే నిరుద్యోగులకు 25వేల ఉద్యోగాలను ఇచ్చామన్నారు. మెగా డీఎస్సీ ద్వారా నిరుద్యోగులకు 11,062 ఉద్యోగాలను నోటిఫికేషన్ ఇచ్చామన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబాబాద్ నుండి కాంగ్రెస్ నుంచి బరిలో ఉన్న అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పోదెం వీరయ్య,ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి,మువ్వ విజయబాబు,బెల్లయ్య నాయక్, ఎంపీపీ చీకమ్మల నాగరత్నమ్మ,తుళ్లూరు బ్రహ్మయ్య, రామ్ రెడ్డి చరణ్ రెడ్డి, సునీత మంగీలాల్,పట్టణ అధ్యక్షులు దొడ్డ డానియల్, కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

## ఏంఎల్ఏ సత్యం ను కలిసిన పవన్ గ్యాస్ ఏజెన్సీ యాజమాన్యం




**కరీంనగర్, ఫిబ్రవరి 29(నినాదం న్యూస్ ):** చొప్పదండి నియోజకవర్గం రామడుగు లోని స్థానిక పవన్ గ్యాస్ ఏజెన్సీస్ యాజమాన్యం దాసరపు చందు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ని కరీంనగర్ లోని అయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా దాసరపు చందు మాట్లాడుతూ, ఉస్మానియా విద్యార్థి ఉద్యమ నాయకుడిగా మొదలైన సత్యామన్న ప్రస్థానం ఎంతోమంది యువ రాజకీయ నాయకులకు స్ఫూర్తిదాయకమని, చొప్పదండి నియోజకవర్గంలో అత్యంత ప్రజాదరణ పొందిన నాయకుడు సత్యమన్న గారని, అయన నాయకత్వం లో చొప్పదండి నియోజకవర్గం సుబిక్షంగా ఉంటుందని తెలుపుతూ ఇప్పటికి గృహలక్ష్మి పథకంతో ప్రతి ఇంటికి 500 రూ. లకే గ్యాస్ అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీదని హర్షం వ్యక్తం చేసారు. నియోజకవర్గం లో పవన్ గ్యాస్ ఏజెన్సీస్ తరపున నేటికీ తమ వంతుగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

## పలు వివాహ వేడుకలలో పాల్గొన్న జివిఆర్



**కరీంనగర్, ఫిబ్రవరి 29(నినాదం న్యూస్):** మానకొండూర్ నియోజకవర్గంలోని పలు వివాహ వేడుకలలో గురువారం రోజున జరిగిన పలు వివాహ వేడుకలకు హాజరై నూతన దంపతులను ఆశీర్వధించిన మాజీ పార్లమెంట్ సభ్యులు బోయినిపల్లి వినోద్ కుమార్ , మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ , బీఆర్ఎస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు జి వి రామకృష్ణారావు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతీ శిశు మందిర్ లో విద్యావిషయక పరిశీలన



**జమ్మికుంట ఫిబ్రవరి 29(నినాదం న్యూస్):** గురువారం రోజున జమ్మికుంట శ్రీ సరస్వతి శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో స్టేట్ అకాడమిక్ ఇంచార్జ్ ఉరే సాంబశివరావు కరీంనగర్ విభాగ్ అకాడమిక్ ఇంచార్జ్ కాటం రవీందర్ పాఠశాలలో ఉదయం నుండి సాయంత్రం వరకు విద్యావిషయక (అకడమిక్ విషయాల)పరిశీలన చేసి అనేక సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా కార్యదర్శి తెళ్ళ రాజమౌళి పాఠశాల ప్రధానాచార్యులు గుడిగందుల సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.